


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | బుధవారం 7-10-2026 | సంపుటి - 31 | సంచిక - 135 | రూ : 4 | పేజీలు: 8

ఆ 45 ఎకరాలు ఎక్కడో తేల్చండి

సమగ్ర సర్వే చేసి వాటిని గుర్తించాలి



- అక్కడ తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మించండి
- వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు
- మల్లన్నసాగర్ జలాల అక్రమ వినియోగదారులపై చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

2లో

వాహనదారుల చలాన్ల బకాయిలు రూ.925 కోట్లు

2లో



పేదవాడి చిన్న కోరికనే సొంతిటి కల...

- అది నెరవేర్చడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం
- ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం
- ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- 5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హర్మూజ్‌లో నౌకపై దాడి..

గాయపడ్డ 11 మంది భారత నావికులు

- పనామా నౌక పై దాడిలో 11 మంది భారతీయులకు గాయాలు
- గాయపడిన సిబ్బందిని ఒమన్ ఆసుపత్రికి తరలించి చికిత్స
- నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం
- ఈ దాడులు వెంటనే ఆగాలని, శాంతిని నెలకొల్పాలని భారత్ డిమాండ్



ఒమన్ తీరంలోని హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణిస్తున్న పనామా జెండాతో కూడిన 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం రాకెట్ దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది భారత నావికులతో సహా మొత్తం 12 మంది సిబ్బంది గాయపడ్డారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

తరువాయి 2లో



ఢిల్లీలో ఉద్రిక్తత
రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్ట్

- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన


దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల

తరువాయి 2లో

కొత్త ఎయిర్‌చీఫ్‌గా

అమృతోష్ దీక్షిత్...

- ప్రస్తుతం వైస్ చీఫ్‌గా ఉన్న దీక్షిత్‌కు పదోన్నతి
- అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న అమర్ ప్రీత్ సింగ్
- 3,500 గంటలకు పైగా ఫైటర్ జెట్ నడిపిన అనుభవం
- త్రివిధ దళాల సమన్వయం, ఆధునికీకరణపై దృష్టి



భారీ సైబర్ ఆపరేషన్

100 మంది ఏజెంట్లు అరెస్ట్

- దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్

2లో

- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు



పాతికేళ్ల పాలన.

చరిత్ర సృష్టించిన మోదీ!

- సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
- ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
- ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి

తరువాయి 2లో

ఆత్మనిర్భర్ భారత్

డీఆర్‌డీవో ఖాతాలో మరో ఘనత

- డీఆర్‌డీవో నుంచి హై-ఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్
- విజయవంతంగా పూర్తయిన ఫ్లైట్ ట్రయల్
- 21 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకున్న ప్రయోగం
- భారత నిఘా, వైమానిక సామర్థ్యాలకు మరింత బలం
- డీఆర్‌డీవో బృందాన్ని అభినందించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



డీఆర్‌డీఓ తన ప్రస్థానంలో మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన హైఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ (హెచ్ఏపీఎస్) ప్రయోగాత్మక పరీక్షను మంగళవారం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ప్రయోగంలో భాగంగా ఎయిర్ షిప్ ఏకంగా 21 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుని, భారత నిఘా, వైమానిక సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ప్రయోగాత్మక ఎయిర్ షిప్ సముద్ర మట్టానికి 21 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. అనంతరం సుమారు 20 కిలోమీటర్ల ఎత్తులో 30 నిమిషాలకు

తరువాయి 2లో

పేదవాడి చిన్న కోరికనే సొంతిటి కల





*** నాణ్యతకు ప్రాధాన్యం**

ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. "మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మనూ చౌదరి, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : పేదవాడికి సొంతింటి కల చిన్న కోరిక అని అది తీర్చడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తిచేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు. ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు.

ఆత్మనిర్భర్ భారత్: డీఆర్‌డీవో
ఖాతాలో మరో ఘనత

డీఆర్‌డీఓ తన ప్రస్థానంలో మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన హైఆల్టిట్యూడ్ ప్లాట్‌ఫామ్ సిస్టమ్ (హెచ్ఏపీఎస్) ప్రయోగాత్మక పరీక్షను మంగళవారం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ ప్రయోగంలో భాగంగా ఎయిర్ షిప్ ఏకంగా 21 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుని, భారత నిఘా, వైమానిక సామర్థ్యాలను బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ప్రయోగాత్మక ఎయిర్ షిప్ సముద్ర మట్టానికి 21 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకుంది. అనంతరం సుమారు 20 కిలోమీటర్ల ఎత్తులో 30 నిమిషాలకు పైగా స్థిరంగా ప్రయాణించి తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ప్రయోగం ముగిసిన తర్వాత కమాండ్ మేరకు ఇది సురక్షితంగా భూమికి చేరుకుంది. ఈ ప్రక్రియలో ప్లాట్‌ఫామ్ నుంచి రియల్ టైమ్ వీడియోతో పాటు వాహన పనితీరుకు సంబంధించిన డేటా నిరంతరాయంగా గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌కు చేరింది. ఆగ్రాలోని డీఆర్‌డీవో అనుబంధ ల్యాబొరేటరీ అయిన 'ఏరియల్ డెలివరీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' (ఏడీఆర్‌డీఈ) ఈ ప్లాట్‌ఫామ్‌ను డిజైన్ చేసి అభివృద్ధి చేస్తోంది. గాలి కంటే తేలికైన ఈ వ్యవస్థను సుదీర్ఘ కాలం పాటు గగనతలంలో నిరంతరాయంగా పనిచేసేలా రూపొందిస్తున్నారు. ఇది నిఘా, కమ్యూనికేషన్స్ వంటి కీలక కార్యకలాపాలకు ఎంతగానో దోహదపడుతుంది. భారత వైమానిక దళం (ఐఏఎఫ్), డీజీసీఏ, ఏఏఐ వంటి పలు సంస్థల సమన్వయంతో ఈ ఫ్లైట్ ట్రయల్‌ను నిర్వహించారు. ఈ అద్భుత విజయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను, వైమానిక దళాన్ని ఇతర భాగస్వామ్య సంస్థలను ఆయన అభినందించారు. అధునాతన ఏరోస్పేస్ సాంకేతిక పరిజ్ఞానంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ఇది ఒక కీలక మైలురాయి అని ఆయన కొనియాడారు.

హార్మూజ్‌లో నౌకపై దాడి.. గాయపడ్డ 11 మంది భారత నావికులు

ఒమన్ తీరంలోని హార్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణిస్తున్న పనామా జెండాతో కూడిన 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం రాకెట్ దాడి జరిగింది. ఈ ఘటనలో 11 మంది భారత నావికులతో సహా మొత్తం 12 మంది సిబ్బంది గాయపడ్డారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులే. దాడి జరిగిన వెంటనే ఒమన్ అధికారుల సహకారంతో గాయపడిన వారిని సమీపంలోని ఖసాబ్ నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నౌకపై జరిగిన ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. బాధితులను ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన ఒమన్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్యం సజావుగా సాగేలా చూడాలని పిలుపునిచ్చింది.

ఆ 45 ఎకరాలు ఎక్కడో తేల్చండి

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలో ఆచూకీ లభించని 45 ఎకరాల భూములు ఎక్కడున్నాయో తేల్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే నిర్వహించిన సర్వేలో ఆచూకీ లభ్యం కానందున, వాటి గుర్తింపునకు వెంటనే సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్దేశించారు. గత నెల 16న శాసనసభలో 22ఏ నిషేధిత భూముల అంశంపై జరిగిన చర్చ సందర్భంగా సర్వే నంబరు 325లో ప్రభుత్వ భూమిని సర్వే చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, భూ కొలతలు దస్త్రాల నిర్వహణ శాఖలు నిర్వహించిన విచారణపై హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు వేసిన కమిటీ, ధరణి అక్రమాలపై ఏర్పాటు చేసిన విచారణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచారణ పురోగతిపై కమిటీ సభ్యులను సీఎం ప్రశ్నించారు.

కేసీఆర్, కుటుంబ సభ్యులకు నోటీసులు

సమీక్షలో పాల్గొన్న అధికారులు సీఎం దృష్టికి క్షేత్రస్థాయి విచారణ వివరాలను వెల్లడించారు. "ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబరు 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డుల్లో నమోదై ఉంది. తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించాం. రికార్డుల్లో ఉన్నదానికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉంది. సర్వే నంబరు 325 సమీపంలోనే మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున, వారి భూముల రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తాం" అని అధికారులు అన్నారు. స్పందించిన సీఎం.. ఆ 45 ఎకరాల భూమిని తేల్చేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు.

అమరవీరులకు.. అర్హులైన రైతులకు..

సర్వే నంబరు 325లో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. "తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీని అక్కడ నిర్మించాలి.

కొత్త ఎయిర్‌చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్

భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు. నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్ 2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు. వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

పాతికేళ్ల పాలన.. చరిత్ర సృష్టించిన మోదీ!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు. భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు. దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం గమనార్హం.

ఢిల్లీలో ఉద్రిక్తత : రాహుల్, ప్రియాంక గాంధీ అరెస్ట్

దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వైపు నిరసన ర్యాలీగా బయలుదేరారు. అయితే, ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి, చేతిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తన నిరసనను తీవ్రతరం చేశారు. అనంతరం ఇతర నేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, శివసేన (యూబీటీ) సహా పలువురు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత లోపించిందని, అవకతవకలు జరుగుతున్నాయని విపక్షాలు గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి.

భారీ సైబర్ ఆపరేషన్: 100 మంది ఏజెంట్లు అరెస్ట్

సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి.

వాహనదారుల చలాన్లే బకాయిలు రూ.925 కోట్లు

హైదరాబాద్: రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనల్ని పాటించేలా చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రాష్ట్ర రవాణా శాఖ కఠిన కార్యాచరణకు సిద్ధమవుతోంది. పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాల రవాణాశాఖలను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల సమాచారాన్ని అధికారులు అధ్యయనం చేస్తున్నారు. రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వాహనదారులకు నిత్యకృత్యంగా మారుతోంది. 2024 జనవరి 1వ తేదీ నుంచి 2026 ఆగస్టు 15 వరకు..కేవలం 32 నెలల వ్యవధిలో నమోదైన ప్రమాదకర ఉల్లంఘనల సంఖ్యే ఏకంగా 3.7 కోట్లు. అంటే నెలకు సుమారు 12 లక్షలు..రోజుకు 39,400.. నిమిషానికి 27 ఉల్లంఘనలు నమోదయ్యాయి.

75% పెండింగ్‌లోనే!

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు విధించిన ఈ చలాన్లలో దేశవ్యాప్తంగా వాహనదారులు చెల్లించాల్సిన బకాయిలు రూ.20 వేల కోట్లు కాగా వీటిలో తెలంగాణలో గడిచిన 32 నెలల బకాయిలే రూ.1332.42 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. ఇందులో 25 శాతమే చెల్లించగా 75 శాతం(రూ.925.77 కోట్లు) చలాన్ల మొత్తం బకాయిగా ఉంది. దీన్ని విద్యుత్ బిల్లుల్లో కలపాలని 'సుప్రీం' ఆదేశించగా..రాష్ట్రంలో బకాయిల వసూలుకు ఏం చేయాలో ప్రభుత్వంతో చర్చించాలని రవాణాశాఖ భావిస్తున్నట్లు సమాచారం.

యువత ముందుకువచ్చి రక్తదానం చేయాలి

*** లయన్ చల్లా శ్రీనివాస్ రెడ్డి**

*** 35 యూనిట్ ల రక్తం సేకరణ**

(ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ : యువకులు అధిక సంఖ్యలో ప ముందుకు వచ్చి రక్తదానం చేయాలని లయన్స్ క్లబ్ 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జీడిమెట్ల ఇండస్ట్రియల్ అసోసియేషన్ అండ్ లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ లుజీడిమెట్ల లోని జె ఐ ఏ భవనం లో రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి 320బి సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చల్లా శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి



ఆసుపత్రి వైద్య బృందం సహకారంతో తమ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిఏటా కనీసం 20 వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను స్థానిక ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరించడం ద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతో సహాయం చేసిన వారమవుతామని అభిప్రాయపడ్డారు.

*** వెయ్యి మందికి ఉచిత పరీక్షలు**

ఈ సందర్భంగా గుండె, ఊపిరితిత్తులు, సాధారణ వైద్య పరీక్షలతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ అని కూడా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన వైద్య శిబిరం లో సుమారు 1000 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. సుమారు 35 మంది వరకు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఈ సందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు.
జీడిమెట్ల ఇండస్ట్రీయల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనేరు సాయి కిషోర్ , సికింద్రాబాద్ నార్త్ క్లబ్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ , సిద్దారెడ్డి , ఎం.సత్యనారాయణ, ఎస్ ఆర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఈవేస్ట్ డిస్పోజల్

*** స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా కార్యక్రమం**



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): స్పెషల్ క్యాంపెయిన్ 6.0లో భాగంగా భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఈవేస్ట్ డిస్పోజల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి 31 వరకు చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా ఐటీ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యాలయంలోని పాడైన, పనికిరాని విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలను సిబ్బందితో కలిసి సేకరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబ్బాల్లో వేశారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ పాత, పనికిరాని ఎలక్ట్రానిక్ పరికరాలను కార్యాలయాల్లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు సేకరించి, పర్యావరణానికి హాని కలగకుండా శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త మోడళ్లు, అప్‌డేట్లు వచ్చాయనే కారణంతో మొబైల్ ఫోన్లను తరచూ మార్చకుండా, సాధ్యమైనంత వరకు ప్రస్తుత పరికరాలనే వినియోగించాలని సూచించారు. అనవసరమైన ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఈవేస్ట్‌ను నియంత్రించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు.కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం రామన్ వి. పాఠక్, ఏజీఎం (సివిల్) రవికుమార్, ఏజీఎం (ఈఅండ్‌ఎం) శంభుశివరావు, డీజీఎం (ఫైనాన్స్) రాజేశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్‌సుందర్, సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శంకర్‌తోపాటు జీఎం కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం

ఎమ్మెల్యే కూనంనేని



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పాల్వంచదంతలబోర ఆర్టీసీ బస్ సర్వీసులును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జెండా ఊపి బస్ సర్వీసును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రధాన రోడ్ల సమస్యను పరిష్కరించామని అతి త్వరలో అంతర్గత రోడ్లు పనులు కూడా పూర్తి చేస్తామని ,ప్రజా రవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని, ఆర్టీసీ బస్సులు సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగసీతారాములు, సర్పంచ్లు బానోత్ రవి , బండి సరస్వతి , బానోత్ రంజిత్, స్థానిక నాయకులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు ,ఉప్పుశెట్టి రాహుల్ , ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

సమాజ సేవలో మరింత చురుగ్గా పనిచేయాలి



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :ఆదిలాబాద్ జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో విజయం సాధించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులు, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ సేవా కార్యక్రమాలపై కలెక్టర్‌తో చర్చించారు. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు, అత్యవసర సమయాల్లో బాధితులకు సహాయ చర్యలు, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులను కలెక్టర్ అభినందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించి పేదలు, నిరుపేదలు, బాధితులు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలని సూచించారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. సమాజ హితం కోసం నూతన కార్యవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రతినిధులు ఆడే క్రాంతి కుమార్, మనోహర్, సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కల్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి. మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలోగల లబ్ధిదారులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ. చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఇబ్రహీం .గ్రామ కార్యదర్శి మౌనిక ఉప సర్పంచ్ కందుకూరి. కృష్ణా రెడ్డి కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ఆరె కృష్ణారెడ్డి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీ సాల యోహాను మరియు వార్డ్ నెంబర్లు ఆవిరబోయిననసతీష్ అమరవరపు నవీన్ అమరవరపు విమల లక్ష్మయ్య మాజీ వార్డ్ నెంబర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయానికి కదం తొక్కిన బీడీ కార్మికులు

*** భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**

ప్రజాస్ఫూర్తి, భైంసా:బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ పథకంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ. మంగళవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలోభైంసా ఐబీ వద్ద నుండి బస్టాండ్ వైపుగా, ప్రభుత్వ ఆసుపత్రి ముందు నుండి కోర్టు మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీడీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. కార్యాలయ సిబ్బందికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న వేలాది మంది కార్మికులు అనేక సంవత్సరాలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజాపాలన అంటే బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్ ను దూరం చేయడమేనా



అని విమర్శించారు.వయసు పైబడిన బీడీ కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్ పథకంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు మాస్ లైన్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య మాట్లాడుతూ.బీడీ కార్మికులు తమ జీవితకాలంలో కష్టపడి పనిచేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్నప్పటికీ, వృద్ధాప్యంలో కనీస జీవన భద్రత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి బీడీ కార్మికుడికి ఆసరా పెన్షన్ అందేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. వృద్ధులకు కూడా చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన ఆరు గ్యారంటీలను 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోభవిష్యత్తులోరాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.బక్కన్న , జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రామలక్ష్మణ్ ,జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.గంగన్న, మరియు జిల్లా కమిటి సభ్యులు కే.లక్ష్మీ ,నాయకురాలు వి.గోదావరి.మాస్ లైన్ పార్టి జిల్లా నాయకులు వి.మహేందర్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి కిరణ్ మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలు వెంటనే నేరవేర్చాలి

*** బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్**

ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు అనేక హామీలు ఇచ్చింది ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా ఇప్పటి వరకు దివ్యాంగులకు ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చడం లేదన్నారు. మంగళవారం మధ్యాహ్నం నల్గొండ జిల్లా పార్టీ కార్యాలయంలో విభాగం జిల్లా కన్వీనర్ రాపోలు సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కో కన్వీనర్ గోలి ప్రభాకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు పింఛన్ 6000 రూ, ఇస్తామని 2016 హక్కుల చట్టాన్ని



సమర్థవంతంగా అమలు చేస్తామని, ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని 80 శాతం సబ్సిడీతో రుణాలు ఇస్తామని ప్రత్యేక శాఖ ఏర్పాటు చేస్తామని స్థానిక ఎన్నికల్లో 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇలా ముప్పైరెండు హామీలు గుప్పించి మా ఓట్లు దండుకుని అధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. అందుకే భారతీయ జనతా పార్టీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ఈ వారంలో మొదలుపెట్టి జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులను చైతన్య పరిచి అందరి చేత సంతకాలు సేకరిస్తామని చెప్పారు తరువాత ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని చెప్పారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో కో కన్వీనర్లు పొన్న రమేష్ ముంత మల్లేష్ యాదవ్ పగిళ్ళ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం

*** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం. చైర్‌పర్సన్ జ్యోతి రమేష్ నాయక్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: మహబూబాబాద్ పట్టణంలోని 27వ వార్డులో,ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకుని, స్థానిక కౌన్సిలర్ నిమ్మల మాధవి శ్రీను ఆధ్వర్యంలో మెగా మెడికవర్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్,వైద్య సేవలను పరిశీలించి, ప్రజలతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రజలకు నాణ్యమైన వైద్య



సేవలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఇటువంటి ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకులు,కార్యకర్తలు, మెడికవర్ హాస్పిటల్ వైద్య సిబ్బంది,డాక్టర్లు,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

మీడియా అకాడమీ చైర్మన్ పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న వర్కింగ్ జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణా తరగతులకు సంబంధించిన ఆహ్వానాన్ని మీడియా ప్రతినిధులు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్లకు



మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ పర్యటనతో పాటు శిక్షణా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రొటోకాల్ చర్యలపై కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. కార్యక్రమం సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. జిల్లాలోని జర్నలిస్టులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీడియా ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్, మీడియా ప్రతినిధులు దేవేందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ పూర్తి.. మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):మహిళలు స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎలిప్స్ సంస్థ ఆధ్వర్యంలో మహదేవ్‌పూర్ మండలం పలుగుల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం పూర్తయింది. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్పంచ్ గారే విజయలక్ష్మి శంకర్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.మహిళలు ఇంటి వద్దనే కుట్టు పనులు చేపట్టి ఆదాయం పొందేందుకు వీలుగా శిక్షణ అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణ ధ్రువీకరణ పత్రాలను ఆధారంగా చేసుకుని బ్యాంకు రుణాలు, వివిధ స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కుట్టు మిషన్‌తో పాటు పేపర్ ప్లేట్ల తయారీ వంటి ఇతర ఉపాధి అవకాశాలను కూడా వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.మారుమూల ప్రాంతమైన పలుగులలో మహిళలకు ఉపాధి ఆధారిత శిక్షణ అందించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంఎస్ సెంటర్ కౌన్సిలర్ రజిత, ట్రైనర్ కోరుకోప్పుల మమత, గ్రామస్థులు, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ పరిరక్షణ కోసం ఐక్య కూటమిను గెలిపించండి

*** మచ్చా వెంకటేశ్వర్లు పిలుపు**



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం :ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎస్ డబ్ల్యు ఎఫ్, టి యం యు, టి డబ్ల్యూ యు, ఐ ఎన్ టి యు సి కూటమిను గెలిపించాలని సిపిఎం నాయకులు కొత్తగూడెం బస్ డిపో నందు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐక్య కూటమికే ఓట్లు వేస్తే ఆర్టీసీ సంస్థ కోసం కట్టుబడి పని చేస్తారని , ఆర్టీసీ సంస్థ ప్రైవేటుపరం చేయాలని ప్రయత్నం చేస్తున్న పాలకవర్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన కోరుతూ , కార్మికుల పరివారాన్ని మోపి ఖాళీ పోస్టులను భర్తీ చేయకుండా ప్రైవేటు సంస్థలకు అప్పచెబుతున్నా విధానాలను స్వస్తి చెప్పాలంటే ఐక్య కూటమి ద్వారానే సాధ్యమవుతుందన్నారు.రీజియన్ లో నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భూక్య. రమేష్, లిక్కి బాలరాజు, బత్తుల నాగేశ్వరరావు, ఇస్నాపల్లి శామ్యూల్, అనిల్, ప్రమోద్ రామకృష్ణ షరీఫ్, శ్రీనివాసు , బాలకృష్ణ, రఘు , నసూర్ ,రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

వేధింపులను, ర్యాగింగ్ ను మౌనంగా భరించవద్దు

*** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: వేధింపులను, ర్యాగింగ్ ను మౌనంగా భరించవద్దని, నిర్భయంగా ఫిర్యాదు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి విద్యార్థులకు సూచించారు.మంగళవారం,డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో విద్యా భారతి హైస్కూల్ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదు చేయడానికి సంకోచించవద్దని తెలిపారు. బాధితుల వివరాలను పూర్తిగోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఆపదలో ఉన్నవారికి అన్ని విభాగాలతోసమన్వయం చేసుకుని అండగా ఉంటామని వివరించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి,జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు అడిగి ఉత్సాహపరిచారు. జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఏర్పరచుకోవాలని సూచించారు.విద్యార్థులు ఇంటర్నెట్ పై ఆధారపడకుండా, పరిమితంగా వాడాలని హితవు పలికారు. మానసిక ఉల్లాసం కోసం పంచతంత్రం వంటి పుస్తకాలు చదవాలని, పెయింటింగ్ వంటి అభిరుచులను పెంచుకోవాలన్నారు.సోషల్ మీడియాలో వ్యక్తిగత విషయాలు పోస్ట్ చేయడం వల్ల వేధింపులకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తక్కళ్లపల్లి ప్రభాకర్ రావు,ఉపాధ్యాయ బృందం,సిబ్బంది, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు వేగవంతం చేయాలి

*** జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :జిల్లాలో పేదలకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పన పనులను వేగవంతం చేసి, సకల సౌకర్యాలతో ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాల పురోగతి, కాలనీల్లో అవుట్ సైడ్ పెయింటింగ్, అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఇళ్ల బాహ్య సౌందర్యం కోసం నాణ్యమైన అవుట్ సైడ్ పెయింటింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాలనీల్లో రాకపోకలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత గ్రావెల్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పైప్‌లైన్ విస్తరణ, నల్లాల ఫిట్టింగ్ తదితర పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు పనుల నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్దేశించిన కాలపరిమితిలోగా అన్ని పనులను పూర్తి చేసి, ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు సిద్ధంగా ఉంచాలని, పనుల్లో జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ బకాయిలు వెంటనే చెల్లించాలి



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :సీసీఐ ఫ్యాక్టరీ డిస్మెంటిల్ అయిన నేపథ్యంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీకి చెల్లించాల్సిన రూ.4.44 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్‌ను రాజర్షిషా ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ సీసీఐ ఫ్యాక్టరీ డిస్మెంటిల్ అయిన సందర్భంలో మున్సిపాలిటీకి చెల్లించాల్సిన రూ.4 కోట్ల 44 లక్షల బకాయిలను వెంటనే చెల్లించాలని, మున్సిపాలిటీకి రావాల్సిన నిధులు అందేలా సీసీఐ అధికారులను ఆదేశించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీసీఐ బకాయిల విషయమై గతంలో పలుమార్లు ఢిల్లీ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సీసీఐ మేనేజర్‌లతో కూడిన కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ సీసీఐ అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై మరోసారి ఢిల్లీ స్థాయి అధికారులతో మాట్లాడి బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రోహిత్‌తో పాటు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్, పర్వేజ్ మహబూబ్ , నాక్సన్ , కిషోర్ సలీం , రషీద్ , రిజ్వాన్ , బబ్లు అన్నపూర్ణ., టీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి


*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా:ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వ్యవసాయ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా పూర్తి చేయాల్సిన ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే, ఇప్పటి వరకు పూర్తయిన ప్రక్రియ, ఇంకనూ పూర్తి చేయాల్సిన ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏకకాలంలోనే డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు. వాలంటీర్లు అందరూ డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షణ ఉంచాలని పేర్కొన్నారు. పంటల కోతల సమయానికి ముందే డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే రబీ పంట కాలంలో రైతులు పంట మార్పిడి విధానాలు విస్తృతంగా పాటించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి రైతుతో మాట్లాడి పంట మార్పిడి విధానాల ఆవశ్యకతను వివరించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ వద్ద సకల సౌకర్యాలు

*** ఘాట్ పరిసరాలను పరిశీలించిన సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మండలంలోని సుందరగిరి గ్రామంలోని బతుకమ్మ ఘాట్ వద్ద ముమ్మరంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.మంగళవారం స్థానిక గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో కలసి బతుకమ్మ ఘాట్ పరిసరాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పండుగ వేళ బతుకమ్మ ఆడటానికి వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘాట్ మైదానాన్ని బ్లేడ్ ట్రాక్టర్‌తో చదును చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష మాట్లాడుతూ.. వేడుకలకు వచ్చే మహిళలకు అన్ని విధాలా వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా విద్యుత్ లైట్ల ఏర్పాటుతో పాటు బతుకమ్మ విగ్రహ ఏర్పాటు పనులను కూడా పరిశీలించినట్లు చెప్పారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలోని 2వ వార్డు నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేసుకున్నామని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగను మహిళలంతా సంతోషంగా, వైభవంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, వార్డు సభ్యులు మంధని ప్రియాంక,గిరబోయిన రాజు,శ్రీమూర్తి శ్రీనివాస్,వంతడ్పుల దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: గవర్నర్ కోటలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కూతురు డాక్టర్ పవిత్ర వాణికి ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అప్ప శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరి బజారులోని అప్పం వీరయ్య స్మారక భవనంలో అప్పం శ్రీనివాస రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30వ తేదీన సిరిసిల్ల బహిరంగ సభలో పద్మశాలి కులస్తులకు సరైన గౌరవం గుర్తింపు ఇస్తానని ప్రకటించారని, ఇచ్చిన మాట ప్రకారం స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు బ డుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిస్వార్థంతో తన చివరి క్షణాల వరకు ప్రత్యేక కొరకు పోరాటం చేసిన త్యాగశీలి గొప్ప నాయకుడు, తెలంగాణ రాష్ట్ర రాష్ట్రం కొరకు తన మంత్రి పదవి కి రాజీనామా చేసిన తొలి ఉద్యమ నాయకుడు అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణి కి గవర్నర్ కోట లో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన త్యాగానికి వారి కుటుంబం నుండి ఉన్న ఏకైక కుమార్తె కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి కొండా లక్ష్మణ్ బాపూజీ గౌరవించాలని బాపూజీ కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ సమాజానికి చేసిన త్యాగానికి సేవలకు గుర్తింపుగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పొన్నం వెంకన్న, యలగందుల సుదర్శన్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి జీవనపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ యలగందుల సాయి, లమిట్టకోల యుగంధర్, బాల్నే క్రాంతి, పోట్ట బత్తుల గోవర్ధన్, పులిపాటి వెంకటేశ్వర్లు, చేపూరి లక్ష్మణ్, యాన్నం ఉమేష్, రాపోలు ఉపేందర్, వోల్టాస్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ ఉద్యోగ మేళాకు ఏర్పాట్లు



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అక్టోబరు 9న భూపాలపల్లిలోని పుష్ప గ్రాండ్ ప్రాంగణంలో భారీ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 300కు పైగా కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత కోసం ఆర్టీఓ ఆధ్వర్యంలో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా నిరుద్యోగులను గుర్తించి మేళాకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పుష్ప గ్రాండ్, బీఐటీఎస్ స్కూల్స్ వద్ద రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూ హాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యువతకు నీడ, మంచినీరు, పారిశుధ్య సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రద్దీ నియంత్రణ, పార్కింగ్, భద్రతకు పోలీసు బందోబస్తు, నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.అర్హత కలిగిన నిరుద్యోగ యువత విద్యార్హతల ధ్రువపత్రాలు, అవసరమైన సర్టిఫికెట్లతో అక్టోబరు 9న మేళాకు హాజరై ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

తుకమ్మ టెండర్‌ను రద్దు చేసి రీటెండర్ నిర్వహించాలి

*** బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి.**



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి: బతుకమ్మ పండుగ ఏర్పాట్ల కోసం హుస్నాబాద్ మున్సిపల్ అధికారులు నిర్వహించిన రూ.15 లక్షల టెండర్‌ను రద్దు చేసి రీటెండర్ నిర్వహించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జునరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు.బతుకమ్మ వేడుకలు నిర్వహించే ఎల్లమ్మ చెరువు కట్టపై ఇప్పటికే సుందరీకరణలో భాగంగా లైటింగ్, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో టెంట్లు, మైక్‌సెట్ల వంటి ఏర్పాట్లకే రూ.15 లక్షల టెండర్ ఎందుకు అవసరమని ప్రశ్నించారు. ప్రతి ఏడాది బతుకమ్మ ఏర్పాట్ల పేరుతో ప్రజాధనం వృథా అవుతోందని ఆరోపించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని జాగ్రత్తగా వినియోగించాల్సిన అధికారులు అధిక మొత్తంలో టెండర్ ఎందుకు నిర్వహించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనం వృథా చేస్తే పోరాటం చేపడతామని హెచ్చరించారు. టెండర్‌ను రద్దు చేసి పారదర్శకంగా రీటెండర్ నిర్వహించాలని కోరారు.

అడవులను, వన్యప్రాణులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

*** ఎఫ్డిఓ రామ్మోహన్**



ప్రజాస్ఫూర్తి , జన్నారం:అడవులను వన్యప్రాణులను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు - వన్యప్రాణి సప్తాహ కార్యక్రమం లో భాగంగా జన్నారం ఎఫ్ డి ఓ రామ్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున జన్నారం రేంజ్‌లోని గోండుగూడ మరియు పైడిపల్లి బీట్ల పరిధిలో ప్రకృతి నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటిఐ), అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ (ఏ టి సి) లకు సంబంధించిన సుమారు 70 మంది విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. వీరందరూ గోండు కూడా గేట్ నెంబర్ వన్ నుండి పైడిపల్లి బీట్ పరిధిలో ఉన్న బైసన్ కుంట వరకు తమ "ప్రకృతి నడక" ను సాగించారు. ఈ సందర్భంగా " ప్రకృతి నడక" లో పాల్గొన్న వారందరికీ అటవీ శాఖ సిబ్బంది కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ ప్రాముఖ్యత, అడవి మరియు వన్యప్రాణుల సంరక్షణ, వాటి జీవన వైవిధ్యం, వన్యప్రాణులు రక్షణ మరియు వాటి సహజ ఆవాసాల పరిరక్షణ మొదలగు అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎఫ్ ఆర్ ఓ ఎస్.కె బాబా ఖాదర్ వలీ, జన్నారం డి ఆర్ వో కే.మమత, ఎఫ్ ఎస్ ఓ. లు యం.శంకర్, శివకుమార్, ఎఫ్.బి.ఓ లు బి.రవి నాయక్, జై.సంతోష్, కే.లక్ష్మణ్, బి.మంగ, అటవీ శాఖ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైరస్,బ్యాక్టీరియాల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలి

*** మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: వరి సాగు చేసిన రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు విజృంభిస్తున్న వైరస్,బ్యాక్టీరియాల వ్యాప్తి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి రైతులకు సూచించారు.మంగళవారం కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో వరి పొలాలను ఆమె పరిశీలించారు.పంటను పరిశీలించిన అనంతరం వరి పంటలో పాము పొడ తెగులు , బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు.రైతులు ఈ తెగుళ్ల నివారణకు తగిన చర్యలు పాటించాలని సూచించారు. పాము పొడ తెగులు నివారణకు, హెక్సాకోనజోల్ 5శాతం ఈసీ మందును 1 మి.లీ. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని , అవసరమైతే 12-15 రోజుల తరువాత రెండోసారి పిచికారీ చేయాలని తెలిపారు.బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు నివారణకు,స్ట్రెప్టోసైక్లిన్ 30 గ్రాములతో పాటు కాపర్ ఆక్సీక్లోరైడ్ 200 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు.తెగులు కనిపించిన పొలాల్లో అధికంగా యూరియా వేయకుండా, పొలంలో నీటిని నిల్వ ఉంచకుండా తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవికుమార్, రైతులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో.. సీసీ కెమెరాల పాత్ర కీలకం

*** రూ.5.60లక్షల విలువైన 26సీసీ కెమెరాల ఏర్పాటు**

*** సీఐ మన్మధకుమార్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: భద్రత.. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను మంగళవారంఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మన్మధకుమార్ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటుతో ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతుందన్నారు. ప్రజలు ఎల్లప్పుడు పోలీసులకు సహకరిస్తూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. గ్రామానికి చెందిన పరిశ్రమ ప్రతినిధులు శ్రీకాంత్, సత్యనారాయణలు రూ.5.60 లక్షల విలువైన 26సీసీ కెమెరాలను విరాళంగా అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత సుందర్, ఎస్ఐ నర్సిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె పద్మజ, వార్డు సభ్యులు సప్పిడి ప్రభాకర్‌రెడ్డి, మాధగోని పరమేశ్వరి శంకర్, అంతటి సౌజన్య ప్రవీణ్, మాజీ సర్పంచులు చీరిక సంజీవరెడ్డి, అంతటి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని కలిసిన హైదరాబాద్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ ఆచంట వెంకటేశ్వరరావు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ లో హైదరాబాద్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్‌గా హెచ్ ఏ ఎల్ కాలనీ కిచెందిన ఆచంట వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా హైదరాబాద్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ గా ఎన్నికైనా ఆచంట వెంకటేశ్వరరావు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద్ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే ఆచంట వెంకటేశ్వరరావు నుశాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెడ్ క్రాస్ కు సంబంధించి ఏడు సూత్రాలను మనసా వాచా కర్మణా అమలు పరుస్తూ ఆచరిస్తూ ఎక్కడ అవసరమైతే అక్కడ ప్రజలకు అతి దగ్గరలో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించారన్నారు.. మీరు నిస్వార్థంగా పనిచేయాలి. అందరి మనలను పొందాలని మనస్ఫూర్తిగా అభినందించారు. ఎమ్మెల్యే చెప్పిన ప్రతి ఒక్క విషయాన్ని తూచా తప్పకుండా పాటిస్తానని ఏ అవసరమొచ్చినా మిమ్ములను కలుస్తానని ఆచంట వెంకటేశ్వరరావు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులు బండారి సాయికుమార్ ,పిక్సెల్ ఎంటర్‌ప్రైజెస్ ఎండి బండారి నేహా , వెలుగు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఇక్కుర్తి నారాయణరావు శ్రేయోభిలాషులు రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైన భజన పోటీలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:ఉమ్మడి నల్లగొండ జిల్లా వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో భజన పోటీలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ చిన్న జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్రం పుట్టినరోజు వేడుకల సందర్భంగా గ్రామాలలో ఉండే కళాకారులను భజన బృందాలను ప్రోత్సహించుట కొరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కార్యక్రమా కన్వీనర్ నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. ఈపోటీలలో 38 భజన బృందాలు 600 భజనపరులు పాల్గొన్నారు.సూర్యాపేట వికాస తరంగిణి శాఖ చక్కటి ఏర్పాట్లు చేశారని పాల్గొన్న భజనపరులు సంతోషం వ్యక్తపరిచారు. జిల్లా స్థాయిలో మొట్టమొదటిసారిగా సూర్యాపేటలో ఈ భజన పోటీలు నిర్వహించడం పట్ల గ్రామాలలో ఉన్న భజన బృందాల సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు. పోటీలకు జడ్జిలుగా అక్కెర నాగేంద్ర చారి టీటీడీ ధర్మచార్యులు, గంగుల శ్రీనివాస్, పుల్లూరి ఉమా టిటిడి భజన బృందాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు కోలాటం , చెక్కభజన బృందాల పోటీలు నిర్వహిస్తున్నామని వేణుగోపాలచార్యులు తెలిపారు.

రిమ్స్ అభివృద్ధికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.మంగళవారం రిమ్స్ వైద్య కళాశాలలోని డైరెక్టర్ చాంబర్‌లో వైద్య, ఇంజనీరింగ్, సంబంధిత శాఖల అధికారులతో రిమ్స్ అభివృద్ధి పనులు, మౌలిక వసతులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చేపడుతున్న సివిల్ పనులు, విద్యుత్ మరమ్మతులు, ఆక్సిజన్ పైప్‌లైన్ పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రిమ్స్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాల నిరంతర పర్యవేక్షణ, నిర్వహణ కోసం తక్షణమే బయోమెడికల్ ఇంజనీర్‌ను నియమించాలని ఆదేశించారు.



రోగులను పరామర్శించేందుకు వచ్చే సహాయకుల కోసం ప్రత్యేక గుర్తింపు కార్డుల విధానాన్ని వెంటనే అమలు చేయాలని రిమ్స్ డైరెక్టర్‌కు సూచించారు. పనిచేయని వెంటిలేటర్లను వెంటనే మరమ్మతు చేయించడంతో పాటు,ఆసుపత్రికి అవసరమైన కొత్త వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన అత్యవసర నిధులను సద్వినియోగం చేసుకుంటూ, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధులకు సిబ్బంది హాజరు, పనితీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రిమ్స్‌లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రావు, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జై సింగ్, వివిధ విభాగాల అధిపతులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలి

*** మంత్రులు పొంగులేటి, దుద్దిల శ్రీధర్ బాబులకు జర్నలిస్టుల వినతి**



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి :జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మంత్రులను మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ లో గృహ సముదాయ భవనాల శంకుస్థాపనకు విచ్చేసిన రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ మినిస్టర్ దుద్దిల శ్రీధర్ బాబులను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రతినిధి బృందం కలిశారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఈ సందర్భంగా ప్రతినిధి బృందం మంత్రులను కోరింది. ఇందుకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. కచ్చితంగా జర్నలిస్టులకు తమ ప్రభుత్వం లో న్యాయం జరుగుతుందని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ఎమ్మెల్యేకె.పి.వివేకానంద్,మాజీఎమ్మెల్యేకూనశ్రీశైలం గౌడ్,టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిబాబా, కార్యదర్శి మల్లేష్, శ్రీనివాస్, జనార్దన్ రెడ్డి లతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లో ఏమైనా అనుమానాలు ఉన్నచో ప్రజలు

*** తమ తమ బిఎల్ఓ లను సంప్రదించాలి.**

*** తహసిల్దార్ బక్కయ్య**

ప్రజాస్ఫూర్తి, జన్నారం: ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఏమైనా (క్లెయిమ్స్ & ఆబ్జెక్షన్స్) మొదలగు అభ్యంతరాల కు సంబంధించి తమకు ఏవైనా క్లెయిమ్స్ లేదా అభ్యంతరాలు ఉన్నట్లయితే, తమ తమ సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించగలరని మంగళవారం రోజున నిర్వహించిన పత్రిక సమావేశంలో తహసిల్దార్ బక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజే ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో ఓటరు పేర్లు నమోదు చేసుకోవడానికి చివరి తేదీ కావున, ప్రతి ఒక ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ క్లెయిమ్స్ మరియు అభ్యంతరాలను సంబంధిత బి ఎల్ ఓ లకు తెలియ చేయగలరని సూచించారు.

తల్లిదండ్రుల కన్నీళ్లు తుడిచిన మాజీ మంత్రి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ జిల్లా,మరిపెడకు చెందిన దారం సుప్రియ, అమెరికాలోని సెయింట్ లూయిస్ లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,ఖమ్మంలోని ఆమె తల్లిదండ్రులు శ్రీనివాస్,జ్యోతిలను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో కుటుంబ సభ్యులను ఫోన్ లో మాట్లాడించారు. భౌతికకాయాన్ని త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి,కొంపల్లి వేణుగోపాల్ రెడ్డి,బొడ శ్రీను నాయక్,మన్యా ప్యాట్నీ,సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయినిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్ మృతి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండల పరిధిలోనిరాయినిగూడెం గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ సునీత అకాల మరణం చెందినందున వారి కుటుంబానికి అంత్యక్రియల కోసం గరిడేపల్లి మండలంలోని ఎంపీడీఓ ఆర్ సరోజ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపినారు వారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మండల పంచాయతీ కార్యదర్శులు మండల ఉపాధి హామీ సిబ్బంది అందరూ చేసిన ఆర్థిక సహాయాన్ని, ప్రభుత్వం ఇచ్చే సహాయం ను వారి అంత్యక్రియల ఖర్చులకోసం వారి కుమారుడికి మంగాపురం గ్రామ సర్పంచ్ బత్తిని అంజయ్య రాయినిగూడెం గ్రామ సర్పంచి గుండు రామాంజి గౌడ్ రాయినిగూడెం మాజీ ఎంపిటిసి బల్దూరి సందీప్ ఏపీవోలు లావుడి సూరనాయక్ మరియు రాయికింది సురేష్ మరియు మండల వీబీజీ రామ్ జీ (ఉపాధిహామీ) సిబ్బంది సమక్షంలో అందించారు. కార్యక్రమంలో ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీను, వనజ, శిరీష, పంచాయతీ కార్యదర్శి సుమిత్ర, కంప్యూటర్ ఆపరేటర్లు వెంకటేశ్వర్లు, పవన్, FAs అధ్యక్షులు సైదాభిరంజాన్, అన్ని గ్రామపంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు మేట్లు పాల్గొనడం జరిగింది

కొండాపూర్ స్టేజీ వద్ద ఉద్రిక్తత

*** నీళ్ల బిందెలతో హుస్నాబాద్-కరీంనగర్ రహదారి దిగ్బంధం**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:ఫోర్ లైన్ పనులతో పైపులు ధ్వంసం 10 రోజులుగా నీటి కష్టాలతో అల్లాడుతున్న గ్రామం బస్సులు నిలిచి ప్రయాణికుల అవస్థలు హుస్నాబాద్ కరీంనగర్ ప్రధాన రహదారిపై ఉన్న కొండాపూర్ స్టేజీ వద్ద మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మండలంలోని కొండాపూర్ గ్రామంలో గత 10 రోజులుగా తాగునీటి కష్టాలు తారస్థాయికి చేరడంతో, విసిగిపోయిన గ్రామస్తులు కొండాపూర్ స్టేజీ వద్ద హుస్నాబాద్‌కరీంనగర్ రహదారిపై బైఠాయించారు.ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా జెసిబి లతో తవ్వకాలు జరపడంతో నల్లా పైపులు ధ్వంసమయ్యాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

*** నీళ్ల బిందెలతో రాస్తారోకో - ట్రాఫిక్ జామ్**

ఖాళీ బిందెలు రోడ్డు మధ్యలో పెట్టి మహిళలు రాస్తారోకో చేపట్టడంతో హుస్నాబాద్‌కరీంనగర్ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఇరువైపులా బస్సులు గంటల కొద్దీ నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిణి వెంటనే స్పందించారు. ఆందోళన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి వారికి నచ్చజెప్పారు.గ్రామంలో నీటి ఎద్దడిని గమనించి తక్షణమే ట్రాక్టర్ల ద్వారా తాగునీటిని తెప్పించి, ఇంటింటికీ తిరిగి నీళ్లు పోయించారు. కార్యదర్శి సత్వర చర్యలతో గ్రామస్తులు శాంతించి రాస్తారోకోను విరమించారు.పైప్ లైన్ మరమ్మతులు కూడా వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని కార్యదర్శి అమృత వర్షిణి గ్రామస్తులకు హామీ ఇచ్చినట్లు తెలిసింది. కార్యదర్శి స్పందన పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

15వ డివిజన్‌లో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్‌లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మంగళవారం రోడ్లు, వీధులు, డ్రైనేజీలను శుభ్రం చేయించారు. కార్యక్రమాన్ని 15వ డివిజన్ కార్పొరేటర్ ఆకునూరి సుప్రియ దగ్గరుండి పర్యవేక్షించారు. డివిజన్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆమె కోరారు. పరిసరాల్లో చెత్తను వేయకుండా పారిశుద్ధ్యసిబ్బందికి సహకరించాలని సూచించారు.మన డివిజన్, మన బాధ్యత, పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి అని సుప్రియ పేర్కొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా అంగాన్ మిలాన్ కార్యక్రమం

*** మోదీ సేవా స్ఫూర్తితో చిన్నారులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్లో భాగంగా హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల, దేవేందర్‌నగర్, పోట్లపల్లి, మడద అంగన్వాడీ క్లస్టర్ సెంటర్లలో అంగాన్ మిలాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు బుక్యా సంపత్ నాయక్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు లకావత్ శారదా నేతృత్వంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మహిళా గ్రూప్ సీఏలను బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి లకావత్ శారద చీరలు అందజేసి, శాలువాలతో సత్కరించారు.కార్యక్రమానికి ఆతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి లక్కిరెడ్డి తిరుమల రెడ్డి, తోట స్వరూప మాజీ ఎంపిటిసి బానాల జయలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెల్దండి రాజేంద్రప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి బైరి అరుణ్,ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు పుదారి కిష్టయ్య, నాయకులు నెల్లి శ్రీనివాస్, బొల్లి సుధాకర్, పెనాల శ్రీనివాస్ వెల్దండి సత్యనారాయణ బొమ్మగాని జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని న్యూ రాంనగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ అంగన్వాడీ కేంద్రంలో నమోదైన చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌లో నమోదైన వారిలో ఎంతమంది ప్రతిరోజూ అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీస్త్రీలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు ధాన్యాలు తదితర పోషకాహారాన్ని ప్రతి నెలా సక్రమంగాఅందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పోషకాహారం సకాలంలో అందేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల్లో తీవ్ర పోషకాహార లోపం (ఎస్ఎఐఎం), మోస్తరు పోషకాహార లోపం (ఎంఎఐఎం) ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటువంటి పిల్లలకు బాలామృతం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వారి ఆరోగ్యం, ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.చిన్నారులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం గుడ్డు, పప్పుతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు పిల్లలకు ఇస్తున్న గుడ్ల నాణ్యతను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.ఈ కార్యక్రమం లో జిల్లా శిశు, సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధ్వానంగా మారిన జే.కే. కాలనీ సీసీ రోడ్డు పునర్నిర్మించాలి

*** జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌కు వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి వినతి**



మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి: వినాయక్‌నగర్, కాకతీయనగర్ డివిజన్ల పరిధిలో నెలకొన్న రోడ్డు సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ వినాయక్‌నగర్ మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్‌ను మున్సిపల్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినాయక్‌నగర్, కాకతీయనగర్ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్నపలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కాకతీయనగర్ డివిజన్ పరిధిలోని జే.కే. కాలనీలో సీసీ రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె వివరించారు.జే.కే. కాలనీలో బాక్స్ డ్రెయిన్ పనులు సుమారు ఆరు నెలల క్రితమే పూర్తయినప్పటికీ, అనంతరం రహదారి పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు. రోడ్డు గుంతలు, అధ్వానమైన ఉపరితలం కారణంగా స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, వృద్ధులు మరియు అత్యవసర సేవల వాహనాలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ రహదారిని పునర్నిర్మించేందుకు అవసరమైన బడ్జెట్‌ను తక్షణమే కేటాయించి అభివృద్ధి పనులను ప్రారంభించాలని క్యానం రాజ్యలక్ష్మి కోరారు. రోడ్డు ప్రస్తుత దుస్థితిని అధికారులకు స్పష్టంగా తెలియజేసేందుకు సంబంధిత ప్రాంతానికి సంబంధించిన వీడియోను కూడా జోనల్ కమిషనర్‌కు అందజేశారు.రోడ్డు సమస్య కారణంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, అవసరమైన నిధులను వీలైనంత త్వరగా మంజూరు చేసి జే.కే. కాలనీ సీసీ రోడ్డు పునర్నిర్మాణ పనులు ప్రారంభించాలని మాజీ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి విజ్ఞప్తి చేశారు.ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

గంజాయి సేవించిన ఐదుగురు యువకులకు డీఅడిక్షన్ చికిత్స



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): గంజాయి సేవిస్తూ పట్టుబడిన ఐదుగురు యువకులను కోర్టు ఆదేశాల మేరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలోని డీఅడిక్షన్ వార్డుకు తరలించినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. గత శనివారం జూకల్ శివారులోని కెనాల్ సమీపంలోని ఖాళీ ప్రదేశంలో గంజాయి సేవిస్తున్న చల్లగరిగ, ముచినిపర్తి గ్రామాలకు చెందిన ఐదుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 27 కింద కేసు నమోదు చేశారు. అనంతరం వారిని భూపాలపల్లి న్యాయస్థానంలో హాజరుపరచగా.. యువకుల భవిష్యత్తు, మానసిక పరివర్తనను దృష్టిలో ఉంచుకుని డీఅడిక్షన్ కేంద్రానికి తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. దీంతో పోలీసుల ఆధ్వర్యంలో వారిని ఎంజీఎం ఆసుపత్రిలోని డీఅడిక్షన్ వార్డుకు తరలించి, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స, కౌన్సెలింగ్ అందేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మండల పరిధిలో గంజాయి సరఫరా, విక్రయాలు, సేవనానికి పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని బీచ్ మొహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యత, పరిశుభ్రతపై సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎన్ని స్కూల్ యూనిఫాం దుస్తులు అందజేశారనే వివరాలను పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని టాయిలెట్ల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువుపై ఆరా తీశారు. మీకు ఇష్టమైన సబ్జెక్టులు ఏవి? ఉపాధ్యాయులు పాఠాలను ఎలా బోధిస్తున్నారు? భవిష్యత్తులో ఏం సాధించాలనుకుంటున్నారు? వంటి ప్రశ్నలు అడిగి విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని,క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, పారిశుద్ధ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లావిద్యాధికారి భిక్షపతి, శిశు సంక్షేమ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తాము

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి




భువనగిరి, ప్రజాస్ఫూర్తి:జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్, అనురాగ్ జయంతిరెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయ నిర్మాణం కోసం తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు .జిల్లాలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నూతన పాలకవర్గం కొత్త ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. ప్రతినెల మొదటి మంగళవారం రెడ్ క్రాస్ సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ,అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ,డిపిఓ శ్రీనివాసరెడ్డి, మేనేజింగ్ కమిటీ డైరెక్టర్లు రామ్ రెడ్డి, పూర్ణచంద్ర రాజు, కుక్కటపు చంద్రశేఖర్,కే ప్రభాకర్ రెడ్డి ,సిహెచ్ సోమ నరసింహ చారి, లావణ్య ,జే అంజయ్య, డాక్టర్ అనిల్ కుమార్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం నూతనంగా గెలిచిన పాలకవర్గానికి జిల్లా కలెక్టర్ గుర్తింపు పత్రాలను అందజేశారు.

మురిమడుగు గ్రామంలో వైద్య శిబిరం



ప్రజాస్ఫూర్తి , జన్నారం:జన్నారం మండల వైద్యాధికారి డా. ఉమాశ్రీ ఆదేశానుసారం మురిమడుగు గ్రామం లోని సోముగూడ లో మంగళవారం రోజున వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జ్వర పీడితులకు మలేరియా, డెంగ్యూ మొదలగు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.గంగాదేవి (ఎం ఎల్ హెచ్ పి), టి.పోచయ్య.(హెచ్ ఏ),జి.సులోచన. (హెచ్ ఏ(ఎఫ్),రాజేశ్వరి, భూమక్క ఆశలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి మార్కెట్లను తలదన్నెల క్వింటా రూ 9200 పలికిన పేట పెసర్లు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు ప్రస్తుత సీజన్లో రైతులు తీసుకొస్తున్న పెసర్లకు జాతీయ స్థాయిలో రికార్డు ధర పడినట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మార్కెట్ సెక్రటరీ ఎం.డి. ఫసీయోద్దీన్ లు తెలిపారు. ప్రభుత్వం పెసర్లకు మద్దతు ధర క్వింటా రూ 8780 ప్రకటించగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కు రైతులు తెచ్చిన పెసర్లకు అంతకు మించి క్వింటా రూ 9,200ల ధర పడిందని ఈ ధర దేశంలోని పెసర మార్కెట్లలో పడే ధర కంటే అధికమన్నారు. దేశంలోనే అతి పెద్ద పెసర మార్కెట్ గా ఉన్న మహారాష్ట్రలోని అకోలా మార్కెట్లో క్వింటా రూ 8,851 ధర పడగా తమిళనాడులోని సేలం మార్కెట్లో క్వింటా రూ 6వేలు పడిందన్నారు. మన ప్రాంతంలోని రైతులు చెత్త చెదారం లేకుండా పరిశుభ్రమైన పెసర్లను మార్కెట్ కి తీసుకొస్తుండడంతో ఈనామ్ లో పోటీతత్వంతో ధర పెరుగుతుందన్నారు. అంతే కాకుండా మన రైతులు పండించిన పెసర్లు దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయని ఇది సూర్యాపేటకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కి వచ్చిన రైతు కళ్ళల్లో ఆనందం నింపేలా పాలకవర్గం, అధికారులు ఎప్పటికప్పుడు ధరలను పర్యవేక్షిస్తూ రైతుల ఉత్పత్తులకు మంచి ధరలు పడేలా కృషి చేస్తున్నామన్నారు.

ష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత గౌరవం



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇందులో భాగంగా సాత్నాల మండలం శక్తి కమిటీ అధ్యక్షులు మెంతం సురేష్, సైద్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు జాదవ్ దత్తు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజల్లో విశ్వాసం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు. బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని చెప్పారు.ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ జనరల్ సెక్రటరీ, డీసీసీ ఆఫీస్ ఇంచార్జి గౌలి సంజీయ్, , టౌన్ అధ్యక్షులు కిజార్ పాషా, సాత్నాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కినక బాపూరావు , గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడసం దౌలత్ , రాథోడ్ కిషన్, రాదేశ్యాంలతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు 36% లాభాల వాటా చెల్లించాలి: టీబీజీకేఎస్

ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:సింగరేణి సంస్థకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని, లాభాల్లో నుంచి కార్మికులకు 36 శాతం వాటా చెల్లించాలని టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్.వెంకటరమణను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ వాస్తవ లాభాలలో ఎలాంటి మినహాయింపులు చేయకుండా 36% ప్రకటించి వెంటనే చెల్లించాలని



కోరారు. ఇప్పటివరకు సంస్థ లాభాలను ప్రకటించకపోవడం విచారకరమన్నారు. కేసీఆర్ హయాంలో సింగరేణి కార్మికులకు లాభాలవాటా శాతాన్ని పెంచి ఇచ్చినట్లు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, టీబీజీకేఎస్ లీగల్ అడ్వైజర్ జి.కె.సంపత్, సెంట్రల్ కమిటీ నాయకులు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ కుమార్, ఎంటెక్ మహేందర్, విద్యాసాగర్, రాజ్ కుమార్, కుమార్, పూర్ణ, రాములు, అరె దివ్య, నరేష్ హైమద్, పాషా తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహంలో వసతులపై ప్రత్యేక దృష్టి సాధించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:మంగళవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డివాడలో ఉన్న ప్రభుత్వ బి.సి. బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహ భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గారు, హాస్టల్‌లోని విద్యార్థుల గదులు, మరుగుదొడ్లు తదితర వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేదని గుర్తించి, వాటికి అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని సూచించారు.వసతి గృహ భవనం పాతబడినందున భవనానికి అవసరమైన పెయింటింగ్ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా హాస్టల్‌లో చిన్నచిన్న మరమ్మతులు ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని గుర్తించి, దసరా సెలవుల సమయంలోనే పూర్తి చేయాలని వసతి గృహ సంక్షేమాధికారిని ఆదేశించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేలా వసతి గృహంలో పారిశుధ్యం, మౌలిక వసతుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి , భువనగిరి మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి వసతి గృహ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే పదో తరగతి, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. అక్టోబరు 11 నుంచి 17 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు అక్టోబరు 23 నుంచి 30 వరకు జరుగుతాయని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌లను నియమించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఉదయం 8.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులకు తాగునీరు, పారిశుధ్యం, వైద్య శిబిరం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విజయలక్ష్మి సూచించారు. సమావేశంలో డీఈఓ లలిత, జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, డీపీఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ సేవా మిలన్‌లో ఘనంగా సేవా కార్యక్రమాలు



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని గానపాడు గ్రామంలో అంగన్వాడీ సేవా మిలన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జీవన జ్యోతి అధ్యక్షత వహించగా, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ముఖ్యఅతిథిగా, సౌడ రమేష్ గౌరవ అధ్యక్షులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్నారులకు చాక్లెట్లు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేయగా, గర్భిణులకు చిరుధాన్యాలు, పౌష్టికాహారంతో కూడిన ప్యాకెట్లను అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సకాలంలో గుడ్లు, పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో, ఓపిక తో చిన్నారులను సంరక్షిస్తూ వారికి అవసర మైన పోషకాహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలేఖ్య మహిపాల్, రాష్ట్ర నాయకులు ఉడుగుల రమేష్, తులసి కళ్యాణి, జిల్లా ఇన్‌చార్జి మహిళా మోర్చా నాయకులు పెద్దోజు సంతోషి,కళ్యాణి,స్వప్న,నీలిమ, ఉమారాణి, డాక్టర్ శశిధర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, పెద్దోజు జగదీష్, ఏలబోయిన సంతోష్, దైద రవి,సాంబ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బోరు కింద బంగారం పండించండి, యాసంగిలో రైతులకు కొత్త ఆశ

*** వరికి స్వస్తి. ఆయిల్ పామ్, కూరగాయల సాగుతో అధిక లాభం**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: యాసంగిలో రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని,జిల్లా ఉద్యాన శాఖ అధికారులు సూచించారు.ఎల్ నినో, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా, బోర్లు,బావుల కింద ఆయిల్ పామ్,నిమ్మగడ్డి, కూరగాయలు,మల్బరీ,ఉల్లి, పండ్లు,పూలు వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పంట మార్పిడి చేయాలని,ప్రతి గ్రామంలో 50 ఎకరాలలో ఆదాయం ఇచ్చే పంటలు సాగు చేయాలని తెలిపారు.సేంద్రియ,ప్రకృతి సేద్యం పాటించాలన్నారు.తక్కువ నీటితో, ఆధునిక పద్ధతులైన ఎత్తు మడులు, మల్చింగ్,బిందు సేద్యం,పందిరి సాగు,ట్రెల్లిస్ విధానంలో సాగు చేయాలని సూచించారు.కూరగాయల పందిర్లు,సాగుకు రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న,మండల ఐకేపీ ఏపీఎం దుర్గారావు,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు,ఐకేపీ సంఘాల సభ్యులు, రైతులు. తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ భవన నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తాము

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ మొదటి సమావేశం జిల్లా కలెక్టర్, అనురాగ్ జయంతిరెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్మించ తలపెట్టిన రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కార్యాలయ నిర్మాణం కోసం తమ పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు .జిల్లాలో విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో నూతన పాలకవర్గం కొత్త ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. ప్రతినెల మొదటి మంగళవారం రెడ్ క్రాస్ సమావేశాలు నిర్వహించుకొని భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు సాగాలని అన్నారు పెంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు ,అదనపు కలెక్టర్ వెంకారెడ్డి ,డిపిఓ శ్రీనివాసరెడ్డి, మేనేజింగ్ కమిటీ డైరెక్టర్లు రామ్ రెడ్డి, పూర్ణచంద్ర రాజు, కుక్కటపు చంద్రశేఖర్,కే ప్రభాకర్ రెడ్డి ,సిహెచ్ సోమ నరసింహ చారి, లావణ్య ,జే అంజయ్య, డాక్టర్ అనిల్ కుమార్, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం నూతనంగా గెలిచిన పాలకవర్గానికి జిల్లా కలెక్టర్ గుర్తింపు పత్రాలను అందజేశారు.

పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసిన నాల్గవ తరగతి ఉద్యోగులు



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన పంచాయతీరాజ్ కమిషనర్ దివ్యను జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ సభ్యులు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*** మలిదశ ఉద్యమకారులు సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబి రెడ్డి**



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి:గరిడేపల్లి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెప్పి అధికారంలోవచ్చినకాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డిఅన్నారు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు 300 గజాలు ఇంటి స్థలం ఇల్లుతోపాటు ఉద్యమకారులకు ప్రత్యేక పించెను అదేవిధంగా అనేక రకాలు హామీలు ఇచ్చిన ప్రజా ప్రభుత్వం హామీలన్నిటిని నెరవేర్చాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు పోకల వెంకటేశ్వర్లు హేమ్లా నాయక్ చింత రెడ్డి గోపాల్ రెడ్డి ఎడవెల్లి వెంకటరెడ్డి పోలిశెట్టి రామయ్య మంగ వీరస్వామి అనంతు చంద్రయ్య పిడమర్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ డాక్టర్ల ఆట కట్టు

*** గార్లలో క్లినిక్ సీజ్. డీఎంహెచ్ఓ సీరియస్ వార్నింగ్**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:అనుమతులు లేకుండా వైద్య సేవలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం, ప్రైవేట్ వైద్య సంస్థల తనిఖీలలో భాగంగా, గార్ల మండలంలోని హర్ష ల్యాబ్, శ్రీ చక్ర ల్యాబ్,శ్రీరామ్ హాస్పిటల్ లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రుల రికార్డులు,పత్రాలు, వైద్యపరమైన పత్రాలను పరిశీలించారు.ఈ తనిఖీల్లో అర్హత లేని ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ టి.అశోక్ నిర్వహిస్తున్న క్లినిక్ ను సీజ్ చేశారు.అర్హత లేని వ్యక్తులు వైద్య సేవలు నిర్వహించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.అర్హత లేని ప్రాక్టీషనర్లు కేవలం ప్రాథమిక సేవలకే పరిమితం కావాలని, అర్హతకు మించి వైద్య చికిత్సలు చేయరాదని తెలిపారు.ముఖ్యంగా సూదులు,సెలైన్లు,ఇంజక్షన్లు వంటి ప్రక్రియలు చేయరాదని హెచ్చరించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్స్ చట్టం ప్రకారం,అవసరమైన అనుమతులు లేకుండా ఆసుపత్రులు,క్లినిక్ లు నిర్వహిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన,సురక్షితమైన వైద్య సేవలు అందేలా, జిల్లాలో తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల్లో పాల్గొన్నవారు.డాక్టర్ విరాజిత, డాక్టర్ శివకుమార్, సీహెచ్ఓ జ్ఞాన సుందరి,జూనియర్ అసిస్టెంట్ రాకేష్ పాల్గొన్నారు.



బుల్లెట్ రైలును అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*** మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆగ్రహం**

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: కేంద్ర ప్రభుత్వ మొదటి రెండు ప్రతిపాదనల ప్రకారమే సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత 54 రోజులుగా బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు భారతీయ జనతా పార్టీ తన సంపూర్ణ మద్దతును కొనసాగిస్తోంది. ఈ ఉద్యమంలో భాగంగా వరుసగా రెండో రోజు కూడా బీజేపీ శ్రేణులు దీక్షా శిబిరంలో కూర్చుని రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిపై నిరసన వ్యక్తం చేశారు. ఈరోజు దీక్షా కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు అలుగుబెల్లి సైదిరెడ్డి మరియు పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు ల ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి నిరాహార దీక్షకు కూర్చున్నారు.



ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యాపేట జిల్లా ప్రజల పట్ల అవలంబిస్తున్న పక్షపాత, నిరంకుశ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం మొదట రూపొందించిన ఒకటి, రెండు అలైన్‌మెంట్ల ప్రకారం బుల్లెట్ ట్రైన్ మార్గం జాతీయ రహదారి 65 కి సమాంతరంగా చౌటుప్పల్, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళాల్సి ఉంది. దీని ప్రకారం సూర్యాపేటకు స్టేషన్ కూడా మంజూరైంది. కానీ, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా సూర్యాపేటను నిర్వీర్యం చేయడానికి, రూటును మార్చి మూడవ ప్రతిపాదనను (ఫ్యూచర్ సిటీ, హాలియా, వాడపల్లి మీదుగా) కేంద్రానికి పంపి సూర్యాపేట ప్రజల నోటికాడి కూడును లాగేసుకుంటోంది.. రాష్ట్ర ప్రభుత్వ పెద్దల రియల్ ఎస్టేట్ లాభాల కోసమే అలైన్మెంట్ నూ మారుస్తున్నారు. ఈ అలైన్‌మెంట్ మార్పుపై కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక అధికార పార్టీ నాయకులు తమ వైఖరిని తక్షణమే స్పష్టం చేయాలి. సూర్యాపేట ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే, రాబోయే గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు, నిరుద్యోగులు, విద్యావంతులు కాంగ్రెస్ పార్టీకి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, చల్లమల్ల నరసిం, ఎండి అబిద్, కర్నాటి కీషన్, మండల అధ్యక్షులు మాదవరపు అనిల్, సర్పంచ్ సుందరి రామారావు మరియు ఉప సర్పంచ్ లు సూర్యాపేట పెన్‌పహాడ్ మండలాల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ,మోర్చాల అధ్యక్షులు , శక్తి కేంద్ర ఇన్చార్జిలు , బూత్ అధ్యక్షులు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు

వెలిదండలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

*** గడ్డిపల్లి సమీక్షా సమావేశంలో పట్టాలు అందజేసిన సర్పంచ్ చెన్నగాని సాంబయ్య**



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి:రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.మండలంలోని గడ్డిపల్లిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్' నిర్మాణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. వెలిదండ గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల పట్టాలను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసాల వెంకటేశ్వర్లు, చెన్నగాని రామయ్య, ఆదూరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జంగం కోటేశ్వర్రావు, వార్డు సభ్యులు గండు యల్లయ్య, నాయకులు అనంతు సైదులు, అల్వాల నాగయ్యతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాస్ఫూర్తి, ఆదిలాబాద్ జిల్లా :తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమ కారుల సమితి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు గుంజాల భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం బోథ్ మండల కేంద్రంలోని ప్రెస్ మీట్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆనాడు 2001 నుండి 2014 చురుకైన ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రావడం కోసం ఎంతోమంది ఉద్యమకారులు కృషిచేసి కేసులు మోసి సంవత్సరాలు తరబడి కోర్ట్ లు చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా ఎంతో నష్టపోయారని వాపోయారు.. ప్రభుత్వం కే. కే కమిటీని వేయడం సంతోషం కానీ ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో గుర్తించకపోవడం కొంత బాధ కలిగిస్తుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పును వెంటనే అమలుపరిచి నెలకు 25వేల పెన్షన్ తో పాటు 250 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మించి, ఉచిత బస్సు సౌకర్యం , ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తెలంగాణ ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అమృత్ రావు పాటిల్, షేక్ మహిమూద్, మాడావి. భీంరావు, షేక్ శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఓటు హక్కు పరిరక్షణకు ఐక్య పోరాటం



జనగామ,ప్రజాస్ఫూర్తి : 'సేవ్ డెమోక్రసీ వీక్-ఓట్ బచావో.. దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రం లో భారీ ర్యాలీ నిర్వహించారు.రైల్వే స్టే షన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ బస్టాం డ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వర కు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్‌కు చేరుకున్న నాయకులు ప్రజాస్వామ్య ప రిరక్షణ, ఓటు హక్కు రక్షణ,ఎన్నికల ప్ర క్రియలో పారదర్శకత తదితర డిమాం డ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్ట ర్‌కు అందజేశారు.ఓటు చోరీపై రాహుల్ గాంధీ ముందే అప్రమత్తం చేశారన్నా సచిన్ సావంత్. ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఐసీసీ జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఇన్ చార్జి సచిన్ సావంత్ మాట్లాడుతూ ఓ టు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు. ఓటర్ల జాబితాల్లో అవకతవ కలు, ఓట్ల తొలగింపు,డూప్లికేట్ ఓటర్లు,చెల్లని చిరునామాల వంటి అంశాల పై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముం దుగానే ప్రజల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఓటర్ల జాబితాల్లో పూర్తి పార దర్శకత కల్పించాలని డిమాండ్ చేశా రు.

సీఈసీ రాజీనామా చేయాలి : ధన్వంతి

డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనా రాయణ మాట్లాడుతూ ఓటు చోరీ ఆరో పణలపై బీజేపీ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటర్ల హ క్కులను కాపాడాల్సిన బాధ్యత ఎన్నిక ల సంఘంపై ఉందన్నారు. ప్రధాన ఎన్ని కల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనా మా చేయాలని డిమాండ్ చేస్తూ, ఓటు హక్కు పరిరక్షణ కోసం ఇండియా కూట మి పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలి పారు.జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొ మ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా స్వామ్యం, ఓటు హక్కు పరిరక్షణకు ప్ర తి ఒక్కరూ ముందుకు రావాలని పిలు పునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా ఇన్‌చార్జి ఎండీ అబ్బాస్ మాట్లా డుతూ సీఈసీ తప్పిదాల కారణంగా అ మాయకుల ఓట్లు తొలగించబడే పరిస్థి తి రావడం దురదృష్టకరమన్నారు. సీపీ ఐ నేత సాయన్న మాట్లాడుతూ ఓటు చోరీ ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం స మాధానం చెప్పాలని, ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో వైటీడీఏ మెంబర్ డా.లక్ష్మీనారాయణ నాయక్, ఎస్ఎస్ఏ రాష్ట్ర చైర్మన్ గంప వేణుగో పాల్, స్టేషన్ ఘనపూర్ ఎస్ఐఆర్ ఇన్ చార్జి దుద్దిల్ల శ్రీనుబాబు, మున్సిపల్ వై ర్‌పర్సన్ కడకంచి బాలమణి, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, టీజేఎస్,సమాజ్‌వాదీ పార్టీ తదితర ఇం డియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా పాలనతోనే.... సంక్షేమం

*** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : ప్రజా పాలనతోనే ప్రజలకు సంక్షేమం అందుతుందని, ప్రజల సహకారంతో ప్రజా ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామ శివారులో 200 కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాల ఉత్తమ కుమార్ రెడ్డితో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. గడ్డిపల్లి ప్రాంతాన్ని ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం పూర్తయితే చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. భవిష్యత్తు తరాలకు అద్భుతమైన అవకాశాలను కల్పించేందుకు ఇటువంటి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రభుత్వం నిర్మిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం మహిళా ప్రభుత్వంగా పనిచేస్తుందని ఒక ఏడాదికి 26 వేల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల లక్ష కోట్లు రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళలకు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. గడ్డిపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి అడ్మిషన్లు కూడా జరగాలని ఆయన ఆకాంక్షించారు. పూర్తయిన పనులకు బిల్లులు పంపించిన వెంటనే నిధులను మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించేందుకు ప్రత్యేకమైన ఒక క్యాలెండర్ను రూపొందించాలని దానికి అనుగుణంగా పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్ను సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రతి వారం జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. పనుల నిర్మాణంలో జాప్యం జరుగుతే సంబంధిత బాధ్యులను శాఖపరమైన చర్యలు తీసుకోవడంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. మారుమూల ప్రాంతమైన గడ్డిపల్లిని చారిత్రాత్మక ప్రదేశం గా గుర్తించే విధంగా ఉత్తంకుమార్ రెడ్డి చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మొదట పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్మాణపు పనులకు సంబంధించిన ఫోటో గ్యాలరీని ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి సందర్శించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మల్లు భట్టి విక్రమార్క కుటుంబం జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం దారపోశారని తెలిపారు. మారుమూల ప్రాంతమైన గడ్డిపల్లిని చరిత్రలో నిలిచిపోయే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలను తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ సహకారంతోనే వారి ఆశీస్సులతోనే నేడు నా కుటుంబం ఈ స్థాయిలో ఉందని వారి రుణాన్ని తీర్చుకోలేనని తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, గడ్డిపల్లి మాజీ సర్పంచి సుందరి నాగేశ్వరరావు, సర్పంచి మా శెట్టి నాగలక్ష్మి శ్రీహరి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కటకం వేణు, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, కటకం రమేష్, మూలగుండ్ల సీతారాములరెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, బచ్చలకూరి కృష్ణ, చింతకాయల సైదులు, బల్దూరి సందీప్, పాకాల పరమేష్, ఆరే కృష్ణారెడ్డి, గార కుంట తండా సర్పంచ్ అరుణ రమేష్, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు, హుజూర్‌నగర్ సిఐ చరమండరాజు, గరిడేపల్లి తహసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, హుజూర్‌నగర్,గరిడేపల్లి, నేరేడుచర్ల ఎస్సైలు చలి కంటి నరేష్, శ్రీకాంత్ గౌడ్ , గోపాల్ రెడ్డి తోపాటు వివిధ శాఖల అధికారులు లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై ప్రశ్నిస్తే అరెస్టులా ..?

*** కేంద్రం తీరుపై మంత్రి పొన్నం ఫైర్.**



హుస్నాబాద్,ప్రజాస్ఫూర్తి:ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని, దాన్ని కాలరాయాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ, శ్రీరాములపల్లిలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ఓటర్ల జాబితా సవరణ పేరిట గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, అర్హులైన ఓట్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించకుండా కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో పనిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు.ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు, ఈసీ అక్రమాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను పోలీసులు అరెస్టు చేయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేసే హక్కును కూడా కేంద్రం లాక్కుంటోందని ధ్వజమెత్తారు.దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ఈసీ వైఖరిని ఎండగడుతున్నా మోదీ సర్కారు నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతి ఓటరు హక్కును కాపాడేందుకు 'దేశ్ బచావో.ఓట్ బచావో' పేరిట పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

సర్ తో ఓటర్ల హక్కులకు భంగం

మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని మహబూబాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ,ఓటర్ల హక్కులకు ఇబ్బంది కలగకుండా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో ఉన్న అనుమానాలను ఎన్నికల సంఘం నివృత్తి చేయాలన్నారు.ప్రధాని మోదీ,హోంమంత్రి అమిత్ షా "ఓటు చోరీ" ఆరోపణలపై సమాధానం చెప్పాలని, అవసరమైతే రాజీనామా చేసి ప్రజా తీర్పు కోరాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుర్నపు సోమయ్య,కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం,ఇండియా కూటమి నాయకులు, చిన్న చంద్రన్న, సాదుల శ్రీనివాస్,అజయ్ సారధి రెడ్డి,బెల్లంకొండ శ్రీనివాస్,మండల వెంకన్న, కొత్తపల్లి రవి కౌన్సిలర్లు,సర్పంచులు పాల్గొన్నారు.

నశాముక్త భారత్–టీబీ ముక్త భారత్‌కు ప్రజా భాగస్వామ్యం కీలకం

: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా :సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో తాము మార్పు తీసుకురావాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ, ఎలాంటి డ్రగ్స్, మాదకద్రవ్యాలు, నషాకు అలవాటు పడబోమని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ ఐడీఓసీలో నిర్వహించిన నశాముక్త భారత్ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొని, నశాముక్తి ర్యాలీని పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని నశాముక్తంగా మార్చేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత యువ దేశాల్లో ఒకటని, యువశక్తి నషా బారిన పడితే దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. "జీవితానికి అవును.. నషాకు నో" అన్న సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.

*** టీబీ నిర్మూలనకు కృషి చేయాలి**

నశాముక్త భారత్‌తో పాటు టీబీ ముక్త భారత్ లక్ష్య సాధనకు కూడా సమష్టిగా కృషి చేయాలని గవర్నర్ అన్నారు.టీబీ పూర్తిగా నయం చేయగల వ్యాధేనని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందులను క్రమం తప్పకుండా తీసుకుంటే టీబీ నుంచి పూర్తిగా కోలుకోవచ్చని చెప్పారు. నశాముక్తి, టీబీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

*** ఇంటి నుంచే ఉద్యమం ప్రారంభం కావాలి**

నశాముక్తి ఉద్యమం ఇంటి నుంచే ప్రారంభం కావాలని గవర్నర్ పిలుపునిచ్చారు. కుటుంబం నుంచి పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా స్థాయికి అవగాహన విస్తరించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎవరైనా నషాకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తిస్తే మౌనంగా ఉండకుండా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.నశాముక్తి ఒక్కరి బాధ్యత కాదని, "ఇది మనందరి బాధ్యత" అని స్పష్టం చేశారు. అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే మెదక్‌ను నశాముక్త జిల్లాగా తీర్చిదిద్దగలమన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించి సమర్థవంతమైన చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినందుకు తెలంగాణ పోలీసులకు దేశంలోనే తొలి ట్రోఫీ లభించడం గర్వకారణమని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులకు గవర్నర్ అభినందనలు తెలిపారు.జూన్ మాసంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు, ఇతరులు నశాముక్తి సంకల్పం చేసిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. ఆ సంకల్పాన్ని ఒక కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి పాఠశాల, గ్రామం, కుటుంబానికి తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాయకత్వంలో నశాముక్తి సంకల్పాన్ని మెదక్ జిల్లా ప్రజా సంకల్పంగా మార్చాలని అన్నారు. ఎక్కడైనా నషాకు సంబంధించిన కార్యకలాపాలు కనిపిస్తే పోలీసు, పౌర పరిపాలన సమన్వయంతో తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రూపొందించే కార్యాచరణకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నశాముక్త మెదక్.. టీబీ ముక్త మెదక్.. ఆరోగ్యవంతమైన, సురక్షితమైన, శక్తిమంతమైన సమాజం లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు.మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు,ఎమ్మెల్యే రోహిత్ రావు, లు మాట్లాడుతూ నషా ముక్త్ మెదక్, నషా ముక్త్ తెలంగాణ కు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని చెప్పారు. అంతకుముందు నషా ముక్త్ భారత్ సెల్ఫీ పాయింట్ వద్ద గవర్నర్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,ఎమ్మెల్యే రోహిత్ రావు కలిసి సెల్ఫీ దిగారు.అనంతరం మహిళా శక్తి స్టాల్ లను సందర్శించారు.స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు.కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డీవి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యకర భవిష్యత్తు

*** ఖిలాషాపూర్‌లో పోషణ మాసం కార్యక్రమాలు**



ఖిలాషాపూర్, ప్రజాస్ఫూర్తి: అంతర్జాతీయ పోషణ మాసం సందర్భంగా ఖిలాషాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం సీమంతం, అన్నప్రాశన, అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శాగ కవిత, పంచాయతీ కార్యదర్శి సురేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మంజుల, నజీమా, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాలల హెచ్ఎంలు డాక్టర్ భారతీ రవీందర్, యాదవరెడ్డితో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి శిశువుకు రెండేళ్లు నిండే వరకు ఉండే తొలి 1,000 రోజులు ఆరోగ్యకర భవిష్యత్తుకు అత్యంత కీలకమని తెలిపారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచన మేరకు ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.ఈకార్యక్రమంలో శ్రీలత, కవిత, రేణుక, రాజమణి, అరుణ, రూసేంద్ర రేణుక ,అనిత, వెంకటమ్మ, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగులందరికీ సదరం పత్రాలు అందించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా:అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సదరం ధ్రువీకరణ పత్రాల జారీపై సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు నిర్వహించిన శిబిరాలు, జారీ చేసిన సదరం సర్టిఫికెట్లు, పెండింగ్ సంఖ్య, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సదరం శిబిరాలు నిర్వహించి, అర్హులకు పారదర్శకంగా సదరం పత్రాలు అందజేయాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను నిర్వహించాలన్నారు. సదరం శిబిరం వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు శిబిరాల నిర్వహణ తేదీ, సమయం వివరాలు ముందుగానే అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేద రెడ్డి కుటుంబాల సంక్షేమం, ఈడబ్ల్యూఎస్, రెడ్డి కార్పొరేషన్ కోసం కృషి

: భాస్కర్‌రెడ్డి



హైదరాబాద్,
ప్రజాస్ఫూర్తి:తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎర్రదొడ్డి భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన సంఘం అధ్యక్షుడు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల సంజీవరెడ్డి, జనరల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొట్టం మధుసూదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణలోని పేద రెడ్డి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై అవగాహన కల్పించడం, రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయడం, విదేశీ విద్యకు అవసరమైన సహాయం అందించడం, అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవగాహన కల్పించడం వంటి అంశాలపై సంఘం తరఫున పనిచేస్తానన్నారు.పేద రెడ్డి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ.. తెలంగాణ రెడ్డి సంఘం ఐక్యత, బలోపేతం, అభివృద్ధి కోసం సంఘం నాయకత్వంతో కలిసి నిరంతరం పనిచేస్తానని చెప్పారు.

సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టుల భర్తీకి దరఖాస్తులు

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

జనగామ,ప్రజాస్ఫూర్తి : మిషన్ శక్తి పథకం కింద జనగామలోని సఖి వన్‌స్టాప్ సెంటర్‌లో 13 పోస్టులను అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలి పారు.సెంటర్ అడ్మినిస్ట్రేటర్, సైకోసోషల్ కౌన్సిలర్, కేస్ వర్కర్లు, పారా లీగల్ పర్సనల్/లాయర్, పారా మెడికల్ పర్సనల్, ఆఫీస్ అసిస్టెంట్, మల్టీ పర్పస్ స్టాఫ్/కుక్, సెక్యూరిటీ/నైట్ గార్డ్ పోస్టులు ఉన్నాయని పేర్కొన్నారు. 21-45 ఏళ్ల వయస్సు కలిగిన అర్హులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తులను అక్టోబర్ 6నుంచి 10వ తేదీ మధ్యాహ్నం 1గంట వరకు జనగామ ఐడీఓసీలోని కలెక్టరేట్ ఇన్‌వార్డ్ సెక్షన్‌లో సమర్పించాలి. దరఖా స్తు సమయంలోనే హాల్‌టికెట్ జారీ చే స్తారు. అక్టోబర్ 11న ఉదయం 10 గం టలకు నెగెటివ్ మార్కింగ్‌తో రాత పరీక్ష,అనంతరం మౌఖిక పరీక్ష నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షకు హా జరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ ధ్రువప త్రాలను వెంట తీసుకురావాలని సూ చించారు. పోస్టుల వారీగా విద్యార్హత లు, అనుభవం, రిజర్వేషన్, సిలబస్, ఇతర నిబంధనల వివరాలను జిల్లా అ ధికారిక వెబ్‌సైట్ “ (https://jangaon.telangana.gov. in utm_source=chatgpt.com) లో, కలెక్టరేట్ నోటీసు బోర్డులో పరిశీలించవచ్చని తెలిపారు.

మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ జన్మదిన వేడుకలు

*** కాంగ్రెస్ శ్రేణులతో కేక్ కట్. మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి**

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్ జన్మదిన వేడుకలను, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో, అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై, కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ కు కేక్ తినిపించి, ఎమ్మెల్యేకు



శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ, 400 మంది కాంగ్రెస్ కుటుంబ సభ్యులతో జన్మదినం జరుపుకున్న ఎమ్మెల్యే అదృష్టవంతులని అన్నారు.ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటూ, పార్టీని ముందుకు నడిపించాలని సూచించారు. మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. వారి నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్,టౌన్ అధ్యక్షులు రావుల మురళీ,అల్లం నాగేశ్వర్ రావు, అంబటి మహేందర్ రెడ్డి, వీరేష్ యాదవ్, ఆయూబ్ ఖాన్, బండారు వెంకన్న,కదిరే సురేందర్,బండారు దయాకర్, దామరకొండ ప్రవీణ్, బానోత్ వెంకన్న, బట్టు శ్రీనివాస్, భద్యా నాయక్, ప్రభురాణి,దనమ్మ, మహేందర్ గౌడ్, సర్పంచ్ లు బాలాజీ రెడ్డి, వీరాస్వామి, సూరయ్య,సంతోష్ నాయక్,సుమన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, రామచంద్రు,సామల నర్సయ్య, పోలేపాక ఉప్పలయ్య,వోలం రాజు,చిదిరాల వసంత రావు, రియాజ్ ఖాన్, గ్రామాల ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎన్ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి, భైంసా :అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, నిజమైన అర్హులకే ప్రభుత్వ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికే అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత సమస్యలను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు అండగా ఉంటాం: కీర్తిరెడ్డి

*** హైకోర్టు స్టే ప్రకారం అధికారులు వ్యవహరించాలి.. పునరావాసం కల్పించే వరకు పోరాటం**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): అంబేద్కర్ సెంటర్‌లో కూల్చివేతకు గురైన చిరు వ్యాపారుల దుకాణాల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ.. చిరు వ్యాపారులకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు, స్టేను పరిగణనలోకి తీసుకుని అధికారులు సహకరించాలని కోరారు.భూపాలపల్లి మునిసిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి పట్టణ అభివృద్ధి పేరుతో పేదల చిరు వ్యాపారాలను తొలగిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎలాంటి రూట్‌మ్యాప్, స్పష్టమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా రోడ్ల అభివృద్ధి పేరుతో పేద చిరు వ్యాపారుల దుకాణాలను తొలగించడం సరికాదన్నారు. గత మూడు రోజులుగా మునిసిపల్, పోలీసు అధికారులు కఠిన చర్యలు చేపడుతూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. దీనికి నిరసనగా బీజేపీ, బీఎంఎస్ నాయకులు, కార్యకర్తలతో పాటు అఖిలపక్ష చిరు వ్యాపారులు నిరాహార దీక్షలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చిరు వ్యాపారుల జీవనోపాధిని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా దుకాణాలను తొలగించడాన్ని ఖండిస్తున్నామని కీర్తిరెడ్డి అన్నారు. అడ్డాలు కోల్పోయిన నిరుపేదలకు పునరావాసం కల్పించే వరకు వారి తరఫున పోరాటం కొనసాగిస్తానని తెలిపారు.సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిశిధర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి సి.దశమంత్‌రెడ్డి, వెన్నంపల్లి పాపయ్య, జన్నె మొగిలి, దొంగల రాజేందర్, గీస సంపత్‌కుమార్, అర్బన్ అధ్యక్షుడు బట్టు రవి, ఎరకల గణపతి, మీనం తిరుపతి, గట్ల శ్రీను, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాసర నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

*** 11 నుంచి 20 వరకు శరన్నవరాత్రి వేడుకలు**

ప్రజాస్ఫూర్తి: భైంసా:చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారు కొలువైన బాసర పుణ్యక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో అంజనీ దేవి తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు.

*** తొమ్మిది రూపాల్లో అమ్మవారి దర్శనం**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధానార్చకులు సంజీవ్ పూజారి తెలిపారు. అక్టోబర్ 11న తొలి రోజు శైలపుత్రి, 12న బ్రహ్మచారిణి, 13న చంద్రఘంట, 14న కూష్మాండ, 15న స్కందమాత, 16న కాత్యాయని, 17న కాళరాత్రి, 18న మహాగౌరి, 19న సిద్ధిదాత్రి అలంకారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

*** 16న మూలా నక్షత్రం.. అక్షర శ్రీకర పూజలు**

ఈ నెల 16న అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అక్షర శ్రీకర పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ పూజలు నిర్వహిస్తే చిన్నారులు విద్యాభివృద్ధి సాధిస్తారనే భక్తుల విశ్వాసం ఉందన్నారు. అక్షర స్వీకార పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

ప్రత్యేక పూజలు.. నైవేద్యాలు

నవరాత్రి ఉత్సవాల తొమ్మిది రోజులపాటు ఆలయ అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించనున్నట్లు తెలిపారు.

*** ఈసారి సాంస్కృతిక కార్యక్రమాలు రద్దు**

ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది సాంస్కృతిక కార్యక్రమాలను రద్దు చేస్తున్నట్లు ఈవో అంజనీ దేవి తెలిపారు. మండపాలు అందుబాటులో లేకపోవడంతో పాటు అభివృద్ధి పనుల కారణంగా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే పలు సేవలను కూడా రద్దు చేసినట్లు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆలయ ఏఈవో గంగా శ్రీనివాస్, సూపరింటెండెంట్లు శివరాజ్, సంజీవరావు, ఆలయ పీఆర్వో నారాయణ పటేల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై,పోలీస్ కానిస్టేబుల్ కొరకు

ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ,ప్రజాస్ఫూర్తి : పోలీస్ శాఖలో సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై), పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాలకు సంబం ధించి వరంగల్ ఉమ్మడి జిల్లా షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్‌లో ప్రిలిమినరీ పరీక్ష వరకు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ అం దించనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభి వృద్ధి శాఖ జనగామ జిల్లా అధికారి దా క్టర్ విక్రమ్ తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మై నారిటీ నిరుద్యోగ అభ్యర్థుల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. స్టడీ సర్కిల్ నిబంధనలు, రిజర్వేషన్ రోస్టర్, డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు దర ఖాస్తు/అక్‌నాలెడ్జ్‌మెంట్,ఎస్ఎస్‌సీ, ఇం టర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు,టీసీ,కుల ,ఆదాయ,రెసిడెన్షియల్,ఆధార్ తదితర ధ్రువపత్రాలతో అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటలలోపు షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్, ఆర్టీసీ కాలనీ,వడ్డేపల్లి,హనుమ కొండలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 916 0606862 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థినుల భద్రతే షీ టీం లక్ష్యం



భూపాలపల్లి, ప్రజా స్ఫూర్తి): మహిళలు, బాలికల భద్రతతో పాటు సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడమే షీ టీం లక్ష్యమని ఎస్సై స్వప్నకుమారి అన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కేజీబీవీ, కళాశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై స్వప్నకుమారి మాట్లాడుతూ..సోషల్ మీడియా ద్వారా అపరిచితులతో పరిచయాలు పెంచుకోవద్దని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని, అపరిచితుల ఫోన్‌కాల్స్‌కు స్పందించి వ్యక్తిగత సమాచారం వెల్లడించవద్దని చెప్పారు. వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.మహిళలు, బాలికలపై జరిగే వేధింపుల్లో పరిచయస్తుల ప్రమేయం కూడా ఉండే అవకాశముందని, అలాంటి సందర్భాల్లో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా షీ టీంను సంప్రదించాలని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.విద్యార్థినులు ప్రయాణ సమయంలో టిసేఫ్ యాప్‌ను వినియోగించుకోవడం ద్వారా ప్రయాణాన్ని మరింత సురక్షితంగా చేసుకోవచ్చన్నారు. అనుమానాస్పద లింకులు, క్యూఆర్ కోడ్‌లు, ఏపీకే ఫైళ్లను క్లిక్ చేయకుండా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలకు ఏదైనా ఇబ్బంది ఎదురైతే షీ టీం 8712658162, అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గుడ్ టచ్-బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళలు, బాలల రక్షణ చట్టాలపై నిజ జీవిత సంఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రోడ్డు విస్తరణపై ప్రశ్నిస్తే అరెస్ట్?

*** అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు వెడల్పు తగ్గింపుపై ఎస్పీకే సాగర్ ప్రశ్నలు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): అంబేద్కర్ సెంటర్‌లో రోడ్డు వెడల్పు తగ్గింపుపై ప్రశ్నించేందుకు వచ్చిన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎస్.పి.కె. సాగర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తూ ప్రజల తరఫున ప్రశ్నలు లేవనెత్తుతున్న సమయంలో పోలీసులు ఆయన్ను వాహనంలోకి ఎక్కించి తీసుకెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రోడ్డు వెడల్పు గతంలో 25 అడుగులు ఉండగా..ఒక భవన యజమాని కోసం 15 అడుగులకు ఎలా తగ్గించారని సాగర్ ప్రశ్నించారు. రోడ్డు వెడల్పులో మార్పు ఎవరి ఆదేశాలతో జరిగిందో, అందుకు సంబంధించిన అధికారిక రికార్డులు ఏమిటో అధికారులు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎమ్మెల్యేకు, సదరు భవన యజమానికి మధ్య ఎన్ఎస్ఆర్ హోటల్‌లో ఒప్పందం జరిగిందన్న ఆరోపణలపై వాస్తవాలను స్పష్టం చేయాలని కోరారు.

*** 'పేదలకు ఒక న్యాయం.. బడాబాబులకు మరో న్యాయమా?'**

పేద ప్రజలకు ఒక న్యాయం.. బడాబాబులకు మరో న్యాయమా అని సాగర్ ప్రశ్నించారు. ప్రజా సమస్యపై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించేందుకు, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించేందుకు భూపాలపల్లికి వచ్చిన తనను పోలీసులు అదుపులోకి తీసుకోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన ప్రశ్నించడం, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తప్పా అని ప్రశ్నించారు.రోడ్డు విస్తరణలో చోటుచేసుకున్న మార్పులపై పూర్తి వివరాలను అధికారులు బహిర్గతం చేయాలని, ప్రజల్లో నెలకొన్న సందేహాలకు అధికారిక రికార్డుల ఆధారంగా సమాధానం ఇవ్వాలని సాగర్ డిమాండ్ చేశారు. ప్రశ్నించిన వారిని అదుపులోకి తీసుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదని పేర్కొన్నారు.

విదేశీ విద్యకు మరో అవకాశం

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ముఖ్యమంత్రి ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2026 ఆగస్టు-సెప్టెంబరు ఫాల్ సీజన్‌కు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ గడువును మరో 15 రోజులు పొడిగించింది. సెప్టెంబరు 30తో ముగిసిన గడువును అక్టోబరు 15 వరకు పొడిగించినట్లు జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి వెల్లడించారు.మాస్టర్స్, డాక్టరేట్ కోర్సుల్లో విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలి. అభ్యర్థి వయసు 35 సంవత్సరాలకు మించకూడదు. డిగ్రీలో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. జీఆర్ఈలో 260 లేదా జీఎంఎటీలో 500 మార్కులు సాధించాలి. అలాగే టీఓఈఎఫ్‌ఎల్‌లో 60, ఐఈఎల్‌టీఎస్‌లో 6.0 బ్యాండ్ లేదా పీటీఈలో 50 మార్కులు పొందిన వారు దరఖాస్తుకు అర్హులు.అర్హులైన విద్యార్థులు తెలంగాణ ఈపాస్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.



ఒకే రోజు ఆరు ఓటీటీలలోకి ఖలీఫా

మాళవికా శర్మ హీరోయిన్‌గా నటించిన మలయాళం మూవీ ఖలీఫా ఒకే రోజు ఆరు ఓటీటీలలో విడుదల కానుంది. పృథ్వీరాజ్ సుకుమారన్ హీరోగా నటించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌గా సినిమాకు సీనియర్ డైరెక్టర్ వైశాఖ్ దర్శకత్వం వహించారు. గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రూపొందిన ఖలీఫా సినిమాలో మోహన్‌లాల్, టోవినో థామస్, సాబీన్ షాహిర్ గెస్ట్‌లు గా కనిపించారు. థియేటర్లలో కమర్షియల్ హిట్‌గా నిలిచిన ఈ మూవీ ఈ నెల 9న ఓటీటీలోకి వస్తోంది. ఒకే రోజు అమెజాన్ ప్రైమ్ వీడియో, ఆహా తెలుగు, మనోరమా మ్యాక్స్, స్టార్ ప్లే, లయన్స్ గేట్ ప్లేతో పాటు సింప్లీ సౌత్ ఓటీటీలలో స్ట్రీమింగ్ కాబోతుంది. మలయాళంతో పాటు తెలుగులోనూ విడుదల అవుతోంది.



తొమ్మిదేళ్ల తరువాత

మాతృభాషలోకి నభానటేష్ రీఎంట్రీ

నభానటేష్ మాతృభాష కన్నడం అయినా తెలుగులోనే ఎక్కువగా సినిమాలు చేసింది. దాదాపు తొమ్మిదేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత మాతృభాషలోకి ఆమె రీఎంట్రీ ఇవ్వబోతుం ది. తాజాగా ఓ కన్నడ మూవీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ సినిమాలో హీరోతో పాటు టైటిల్ మంగళవారం రివీలయ్యాయి. రొమాంటిక్ లవ్‌స్టోరీగా తెరకెక్కుతోన్న ఈ సినిమాకు కెమిస్ట్రీ అనే పేరును ఖరారు చేశారు. ఈ కన్నడ మూవీలో ధ్రువ్ సర్జా హీరోగా నటిస్తోన్నాడు. ఓ స్పెషల్ వీడియో ద్వారా కెమిస్ట్రీ సినిమాను అనౌన్స్‌చేశారు.

దసరాకే క్రేజీ కళ్యాణం

నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో బాక్సాఫీస్ వద్ద అనుపమ పరమేశ్వరన్ పోటీ పడబోతుంది. ఆమె నటించిన క్రేజీ కళ్యాణం మూవీ ఈనెల 30 రిలీజ్ కావాల్సి ఉండగా దసరా కానుకగా ఈనెల 16నే థి యేటర్లలో సందడి చేయబోతోంది. తాజాగా మేకర్స్ ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. అనుపమ పెళ్లి కూతురు గెటప్‌లో కనిపిస్తుండగా ఆమె వెనుక తరుణ్ భాస్కర్, సీనియర్ నరేష్, అఖిల్ టెన్షన్ పడుతున్నట్లుగా కని పించడం ఆసక్తిని పంచుతోంది. రొమాంటిక్ కామెడీగా వస్తున్న ఈ మూవీకి భద్రప్ప గాజుల దర్శకత్వం వహి స్తున్నారు. అయితే అక్టోబర్ 15న రజనీకాంత్ జైలర్ 2, అక్టోబర్ 16న రణబాలి ప్రేక్షకుల ముందుకు రానుండగా అనుపమ మూవీకి థియేటర్లు దొరుకుతాయా? అన్నది ఆసక్తిక రంగా మారింది.



హుషారు 2 ను తెరకెక్కిస్తున్నారు

టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రలో నటించిన హుషారు మూవీ చిన్నసిని మాల్లో పెద్ద విజయంగా నిలిచింది. కామెడీ, పాటలు యూత్ ఆడియెన్స్‌ను మెప్పించాయి. శ్రీ హర్ష కొనుగంటి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు సీక్వెల్ రాబోతుంది. హుషారు 2 పేరుతో తెరకె క్కుతోన్న ఈ సీక్వెల్‌ను అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఇందులో మహేష్‌బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటిస్తోన్నాడు. రాహుల్ రామకృష్ణతో పాటు రవి ఆంథోనీ, దినేష్ తేజ్, శశిధర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. హుషారు 2లో విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు హీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈ సీక్వెల్ మూవీ షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతున్నా రు. ఈ ఏడాది చివరలో హుషారు 2 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

భార్య హీరోయిన్.. భర్త విలన్

భర్త జహీర్ ఇక్బాల్ తో కలిసి బాలీవుడ్ బ్యూటీ సోనాక్షి సిన్హా ఓ రొమాంటిక్ థ్రిల్లర్ సినిమా చేస్తోంది. తూ హై మేరీ కిరణ్ పేరుతో రూపొందిన ఈ సినిమాకు కరణ్ రావల్ దర్శకత్వం వహించారు. అక్టోబర్ 23న ఈ బాలీవుడ్ మూవీ థియేటర్లలోకి రాబోతుంది. ఈ మూవీలో సోనాక్షి హీరోయిన్‌గా నటిస్తోండగా, జహీర్ విలన్ పాత్రలో కనిపించబోతుండటం గమనార్హం. రియల్‌లైఫ్‌లో భార్యాభర్తలైన వీరిద్దరు రీల్‌లైఫ్‌లో శత్రువులుగా నటిస్తుండటం బాలీవుడ్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.